**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27-09-2017.**

# <u>వరకట్నప వేదింపుల కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2012వ సంవత్సరంలో **క్రైం.నెం.156/2012 సెక్షన్ 304(బి), 498 (ఎ) ఐ.పి.సి 4 ఆఫ్ డి.పి యాక్ట్** కేసులో నిందితులైన షేక్ యూసఫ్ (31)కు ఈ రోజు అనగా ది.27.09.2017న 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7సం॥ జైలు శిక్ష మరియు 3 వేలు జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.16.03.2012వ తేది పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యనమలకుదురు, ఇందిరానగర్‌కు చెందిన షేక్ మహబూబి (25 సం॥)లు అను ఆమె తన భర్త వరకట్నం వేదింపుల కారణంగా ఆమె ఉరివేసుకుని చనిపోయినట్లు తన తల్లి గారైన పామర్రుకు చెందిన షేక్ హనీపా (45) ఇచ్చిన పిర్యాధు మేరకు పెనమలూరు పోలీస్‌వారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన షేక్ యూసఫ్ (31)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ పోలీసువారి సహకారంతో, 9 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 5వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టువారు, జడ్జి శ్రీమతి యమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.27.09.2017న నిందితునకు 7సం॥ జైలు శిక్ష మరియు 3 వేలు జరిమానా విధించడం జరిగింది.

---xx---